SAKSHI TELUGU DAILY

02nd July, 2020

# ఆన్‌లైన్‌లో పరీక్షలు విజయవంతం



ఆన్‌లైన్‌లో ఐఐటీ ఫైనల్ ఇయర్ పరీక్షల నిర్వహణ

- ఐఐటీ డైరెక్టర్ ఆర్‌వి రాజకుమార్

**భువనేశ్వర్:** ఆన్‌లైన్‌లో ఎండ్ సెమిస్టర్ పరీక్షల నిర్వహణ విజయవంతంగా ముగిసింది. సంప్రదాయ విధానం తరహాలో ఆన్‌లైన్‌లో ఫైనల్ సంవత్సరం పరీక్షలు నిర్వహించినట్లు స్థానిక ఐఐటీ డైరెక్టరు ప్రొఫెసరు ఆర్. వి. రాజకుమార్ బుధవారం తెలిపారు. సమగ్రంగా 526 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో పరీక్షలు రాశారు. బీటెక్ నుంచి 206 మంది, డ్యూయల్ డిగ్రీ కోర్సు నుంచి 36 మంది, ఎమ్.ఎస్సీ విద్యార్థులు 75 మంది, ఎమ్.టెక్ అభ్యర్థులు 167 మంది, పీహెచ్‌డీ అభ్యర్థులు 42 మంది ఆన్‌లైన్‌లో పరీక్షలు రాశారు. ఈ ఏడాది జూన్ నెల 24వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఫైనల్ సంవత్సరం పరీక్షలు నిర్వహించామని తెలిపారు.